# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు
## (1-7 ఆగష్టు 2022)

bpni
putting child nutrition at the forefront of social change

## “ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహం పై దృష్టి పెడదాం”

https://bfhi-india.in/

## ఈ సంవత్సరం వారోత్సవాల లక్ష్యాలు

1. విధానాల రూపకర్తలు మరియు కార్యక్రమ నిర్వాహకులకు దేశంలోని ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం.
2. ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ పద్దతులు అవలంబించేలా చూడటం.
3. ప్రసూతి ఆసుపత్రి సిబ్బంది- తమ ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించడానికి తల్లిపాల నైపుణ్యాలపై శిక్షణ పొందివుండేలా చూడటం.



# తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రులపై దృష్టి ఎందులకు ?

పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగి జీవించడానికి భారత ప్రభుత్వ కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు యూనిసెఫ్ సంస్థల వారు –

1. బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం.
2. మొదటి ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం.
3. ఆరు నెలల మీదట అనువైన కుటుంబ ఆహారం అదనముగా ప్రారంభించడం.
4. తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు లేదా ఆపైన వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం –సరైన పోషణవిధానంగా సిఫార్సు చేస్తున్నారు.

ఈ పోషణవిధానం వలన పిల్లలలో సంభవించే పౌష్టికాహార లోపంతో పాటు అధిక బరువు, ఊభకాయం, పెద్దలైన తర్వాత వచ్చే ఆహార సంబంధిత అసాంక్రమిక జబ్బులైన చెక్కెర వ్యాధి, గుండెజబ్బులు, క్యాన్సర్ జబ్బులు మొదలగునవి రాకుండా కూడా నివారించవచ్చును.

తల్లిపాలు ఇవ్వని కారణంగా కలిగే నష్టాలపై జరుపబడిన ఒక అంతర్జాతీయ అధ్యయనంలో – మన దేశంలో ప్రతి సంవత్సరం నీళ్ల విరేచనాలు, నిమోనియావంటి జబ్బులతో సుమారు ఒక లక్ష మంది పిల్లలు మరణిస్తున్నారు. అలాగే ప్రతి ఏటా 34.7 మిలియన్ల పిల్లలు నీళ్ల విరేచనాలకు, 2.4 మిలియన్ల పిల్లలు నిమోనియా జబ్బులకు, 40,382 మంది పిల్లలు ఊబకాయానికి గురవుతున్నారు. అలాగే తల్లిపాలు ఇవ్వని కారణంగా ప్రతి ఏటా సుమారు 7000 మంది తల్లులు రొమ్ము క్యాన్సర్, 1700 మంది తల్లులు అండాశయం క్యాన్సర్, 87,000 మంది తల్లులు చక్కెర జబ్బుల బారిన పడుతున్నారు. వివరించిన జబ్బుల చికిత్సకు ప్రతి సంవత్సరం మన దేశంలో సుమారు 106.05 అమెరికన్ డాలర్ల సొమ్ము ఖర్చు అవుతున్నది.

ఇంతటి అసమాన్య విలువలువున్న తల్లిపాలను ఇచ్చే తల్లుల సంఖ్య మనదేశంలో అంత ఆశాజనకంగా లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి అంచనా ప్రకారం ప్రసూతి ఆసుపత్రులలో పది సూచనల తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహాన్ని అవలంభించినట్లైతే తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్యను అనూహ్యంగా పెంచవచ్చని తెలియుచున్నది. ప్రసవము మరియు నవజాత శిశువుల సంరక్షణపై 2016 సంవత్సరంలో జరిగిన 58 అద్యాయనాలలో – ప్రసూతి ఆసుపత్రులలో పది సూచనల తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహాన్ని అవలంభించినట్లైతే –

1. మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించడం.
2. మొదటి ఆరు నెలల కాలం కేవలం తల్లిపాలు మాత్రం ఇప్పించడం.
3. రెండు సంవత్సరాల కాలం తల్లిపాలు కొనసాగించడం మొదలుగునవి పెంపొందించవచ్చునని తెలియవచ్చుచున్నది.

## నిర్దేశించిన విధముగా పిల్లలకు తల్లిపాలు ఇవ్వని కారణముగా మనదేశములో ఏటా కలిగే నష్టాలు

నివారించగల పిల్లల మరణాలు
**1,00,000**



పిల్లలలో నీళ్ల విరేచనాల కేసులు
34,791,524

పిల్లలలో నిమోనియా కేసులు
2,470,429

పిల్లలలో ఊబకాయులు
40,382

రొమ్ము క్యాన్సర్ జబ్బుతో తల్లులు
7,976

అండాశయపు క్యాన్సర్ జబ్బుతో తల్లులు
1,748

మధుమేహ వ్యాధితో తల్లులు
87,855

అనారోగ్య చికిత్స ఖర్చు
106.05 మిలియన్ల
అమెరికన్ డాలర్లు


Source: https://www.aliveandthrive.org/en/country-stat/india

[i] Dylan D Walters, Linh T H Phan, Roger Mathisen, The cost of not breastfeeding: global results from a new tool, Health Policy and Planning, Volume 34, Issue 6, July 2019, Pages 407–417, https://doi.org/10.1093/heapol/czz050

[ii] Rafael Pérez-Escamilla, Josefa L. Martinez, Sofia Segura-Pérez; Impact of the Baby-friendly Hospital Initiative on breastfeeding and child health outcomes: a systematic review; First published: 29 February 2016; https://doi.org/10.1111/mcn.12294

# అంతరాలు. సవాళ్లు. అవరోధాలు

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్.-5) 2021 ప్రకారం మనదేశంలో 88.6 శాతం ప్రసవాలు ఆసుపత్రులలో జరుగుచున్నవి. ఇందులో కేవలం 41.6 శాతం తల్లులు మాత్రమే మొదటి గంటలో తల్లిపాలు ప్రారంబిస్తున్నారు. మొదటి గంటలో తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-1(1992-93)లో 9.5 శాతం నుంచి ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5 (2019-21)లో 41.6 శాతానికి పెరిగినది. కానీ ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5లో 18 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ సంఖ్య తక్కువగా వున్నది. ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-4 తో ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5 పోల్చినట్లైతే మొదటి గంటలో తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య అలాగే స్థిరంగా వున్నది. ఇది ఆందోళన కలిగించే విషయం. అంటే ప్రసూతి ఆసుపత్రులలో తల్లులకు ప్రసవ సమయంలో సరి అయిన సహకారం లభించడం లేదని విశిదమవుతున్నది.




దీనిని బట్టి చూస్తే ప్రసూతి ఆసుపత్రులలో జరిగే సాధారణ కాన్పులు మరియు సిజేరియన్ కాన్పులు అయిన తల్లులకు ప్రసవ సమయంలో సరిఅయిన సహకారం అందించినట్లు అయితే మొదటి గంటలో తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య పెంచవచ్చును.

ప్రపంచ బ్యాంకు 2019వ సంవత్సరంలో దక్షిణాసియా దేశాలైన ఇండియా, నేపాల్, బాంగ్లాదేశ్‌లలో శిశుమైత్రి ఆసుపత్రుల పది సూచనల తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహం అమలుకావడంలో ఎదురవుతున్న సవాళ్ళు మరియు అమలుకు కల అవకాశాలపై జరిపిన అధ్యయనంలో, మనదేశంలో ఈ పథకం అమలుపై అంత శ్రద్ధ వున్నట్లు కనబడటం లేదని తెలుస్తున్నది.

**ఈ అధ్యయనంలో వెల్లడైన సవాళ్లు**

1. ఆసుపత్రి యాజమాన్య బాధ్యతా లోపం, నిధుల కొరత
2. సిబ్బంది కొరత
3. అధిక పనిభారంతోవున్న వైద్య సిబ్బంది
4. పర్యవేక్షణ లోపం
5. ప్రైవేటు ఆసుపత్రులు భాగస్వామ్యులు కాకపోవడం
6. అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్నాయాల చట్టం సరిగ్గా అమలు కాకపోవడం
7. సాంకేతిక సహకార లోపం మరియు ముందుండి నడిపించేవారు లేకపోవడం

**అవరోధాలు**

ప్రసూతి ఆసుపత్రులలో

- ప్రసవం అయిన వెంటనే బిడ్డను తల్లినుంచి వేరు చేసి వుంచడం, (ముఖ్యంగా సిజేరియన్ కాన్పులలో )
- శిక్షణ కాని ఆరోగ్య సిబ్బంది పనిచేస్తూ వుండటం
- పాల పౌడర్ పరిశ్రమల వారి ప్రభావంతో అనవసరంగా పాల పౌడర్ వినియోగించడం
- గర్భిణీ స్త్రీలకు మరియు ప్రసవించిన తల్లులకు - తల్లిపాలు అందించడంపై సరిఅయిన సమాచారం మరియు సహకార లోపం

ముఖ్యమైన అవసరోధాలుగా కనబడుతున్నాయి.

మనదేశంలో గత ఐదు సంవత్సరాలలో సిజేరియన్ ప్రసవాలు విపరీతంగా జరుగుతున్నాయి.ఇవి ప్రైవేటుఆసుపత్రులలో 47.4 శాతంగాను, ప్రభుత్వ ఆసుపత్రులలో 14.3 శాతంగాను (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5, 2019-21) వున్నవి. దీనితో సిజేరియన్ అయిన తల్లులకు సరైన సహకారంలేక తల్లిపాలిచ్చే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది.

కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖవారి తల్లిపాల సంస్కృతి ప్రోత్సహించే “మా” కార్యక్రమం మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి సవరించిన (2018) పది సూచనల తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ కార్యక్రమాల ప్రకారం ప్రసూతి ఆసుపత్రులలో - ఐ.యం.యస్. (తల్లిపాల ప్రత్యామ్నాయాలు, పాల బాటిళ్ళు మరియు శిశు ఆహారముల ఉత్పత్తి, పంపిణీ మరియు సరిఫరా క్రమబద్ధీకరణ) 1992 సవరణలతో 2003 చట్టం అమలు, శిశువులకు ఆహారం అందించే విషయాలపై ఒక లిఖిత పూర్వక ప్రణాళిక మరియు ఆ ప్రణాళిక అమలుపై పర్యవేక్షణ, తల్లిపాలు అందించే నైపుణ్యాలపై శిక్షణ పొందిన సిబ్బంది వుండటం, ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు, ప్రసవించిన తల్లులకు తల్లిపాలు అందించడంలో సరైన సమాచారం మరియు సహకారం ఇవ్వడం, ప్రసవించిన వెంటనే తల్లిపాలు ప్రారంభించేలా సహకరించడం, తల్లి బిడ్డలను ఒక్కటిగా వుంచడం, వైద్య రీత్యా అవసరమైతే తప్ప ఏ ఇతర ఆహారం బిడ్డకు ఇవ్వకుండా చూడటం మొదలగునవి పాటించాలని చెప్పబడివున్నది.

కాని భారత ప్రభుత్వం యొక్క ఈ ‘మా” కార్యక్రమం ఇంతవరకు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో అమలుకు నోచుకోలేదు.

[iii] http://rchiips.org/nfhs/NFHS-5_FCTS/India.pdf
[iv] https://documents1.worldbank.org/curated/en/916891573111241173/pdf/South-Asia-Baby-Friendly-Hospital-Initiative-in-South-Asia-Implementing-Ten-Steps-to-Successful-Breastfeeding-India-Nepal-and-Bangladesh-Challenges-and-Opportunities.pdf

# భారతదేశంలో తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రులకు - ఒక కొసమెరుపు

తల్లిపాలు ఇచ్చే తల్లుల సంఖ్య పెంపొందించడానికి “తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రులు” చాలా అవసరం. బి.పి.ఎన్.ఐ. సంస్థ వారు ఏ.హెచ్.పి.ఐ. సంస్థ వారి భాగస్వామ్యం మరియు 13 వృత్తిపరమైన సంస్థల సహకారంతో “తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రుల ధృవీకరణ” కార్యక్రమాన్ని రూపొందించారు. ఇది ముఖ్యంగా ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో మొదటి గంటలో తల్లిపాలు ప్రారంబించే వారి సంఖ్య పెంచడం దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయబడినది.


ఈ కార్యక్రమం 2019 సంవత్సరంలో అప్పటి కుటుంబ ఆరోగ్య సంక్షేమం మంత్రిత్వ శాఖ కమీషనర్ గారి సారధ్యంలో రూపొందించబడింది. కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి సాంకేతిక సలహా కమిటీ అభివృద్ధిచేసిన ఉపకరణాలు ఈ కార్యక్రమానికి ఉపయోగించ బడుతున్నది.




Dr Gridhar Gyani, DG, AHPI and Dr Arun Gupta of BPNI signing the MOU

బి.పి.ఎన్.ఐ. సంస్థ ఈ కార్యక్రమానికి జాతీయ ధృవీకరణ కేంద్రంగా పనిచేయుచున్నది. బి.పి.ఎన్.ఐ.వారి సాంకేతిక సలహా సహకారాలతో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రసూతి ఆసుపత్రులు ‘తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రులుగా ధృవీకరణకు’ కొద్దిపాటి రుసుము చెల్లింపుతో నిర్వహించబడుతున్నది. ఈ ధృవీకరణ కార్యక్రమానికి నమోదు చేసుకున్న ప్రసూతి ఆసుపత్రులు ముందుగా స్వీయ అంచనా చేసుకోవాలి. అటు తర్వాత బి.పి.ఎన్.ఐ.వారు ఒక ప్రత్యేక బృందాన్ని ఆ ఆసుపత్రులకు పంపించి వారిచే మరో అంచనా చేయబడుతుంది. అటుపిమ్మట నిర్దేశించిన విదంగా అన్ని వసతులు వున్నట్లైతే బి.పి.ఎన్.ఐ. వారు ఈ ఆసుపత్రులను “తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ ఆసుపత్రులు”గా ధృవీకరించడం జరుగుతుంది. ఒక్కసారి ధృవీకరించబడితే ఆ ధృవీకరణ 3సంవత్సరాల వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం అధికారికంగా 2021వ సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇంత వరకు మనదేశంలో రెండు ప్రసూతి ఆసుపత్రులు ధృవీకరించబడ్డాయి. మరో 20 ప్రసూతి ఆసుపత్రులు ఈ ధృవీకరణకు నమోదు చేసుకుని వున్నాయి.

**BPNI and AHPI encourage hospitals with maternity services to apply for accreditation, please click HERE https://bfhi-india.in/home.php**



# ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పది సూచనల
# తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ పద్ధతులు (2018)

**కీలక విధానాల నిర్వహణ**

1. ప్రపంచ ఆరోగ్య సంస్థ సంబంధిత సమావేశ తీర్మానాలను అనుసరించి అంతర్జాతీయ తల్లిపాల ప్రత్యామ్న్యాయాల మార్కెటింగ్ చట్టం అమలు
2. శిశువులకు అహారము అందించే పద్ధతులపై ఒక లిఖిత ప్రణాళిక ఆసుపత్రి సిబ్బందికి మరియు తల్లిదండ్రులకు అందుబాటులో ఉంచడం.
3. లిఖిత ప్రణాళిక అమలు తీరు తరుచుగా పర్యవేక్షిస్తూ నమోదు చేయడం
4. తల్లులకు సహకరించడానికి ఆసుపత్రి సిబ్బంది తల్లిపాల ప్రాముఖ్యతపై చక్కటి అవగాహన కలిగి మరియు తల్లిపాలు అందించే మెలకువలపై నైపుణ్యాలు తెలుసుకొని ఉండడం.

**గర్భిణీ స్త్రీలు మరియు తల్లులకు సహకరించవలసిన కొన్ని ముఖ్య విషయాలు**

1. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించడం
2. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డను తల్లి దగ్గరకు చేర్చి అవిరామ తల్లి-బిడ్డ చర్మ స్పర్శతో వుంచి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బిడ్డకు తల్లిపాలు అందించేలా సహకరించడం.
3. తల్లిపాలు ప్రారంభించినప్పటి నుంచి తల్లిపాలు కొనసాగించడానికి సహకరించడం, ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని అధిగమించడానికి సహకారం అందించడం.
4. వైద్యరీత్యా అవసరమైతే తప్ప తల్లిపాలకు బదులు ఏ యితర ఆహారము బిడ్డకు ఇవ్వకుండా చూడడం.
5. 24 గంటలు తల్లిబిడ్డ ఒక్కటిగా ఉండేలా చూడడం
6. పిల్లలను గమనిస్తూ వారిలో ఆకలి సంకేతాలను గుర్తించి తల్లిపాలు అందించేలా తల్లులకు సహకరించడం.
7. పాల బాటిళ్లు, పాల పీకలు వినియోగమువలన కలిగే నష్టాలను తల్లులకు వివరించడం.
8. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్ళిన తరువాత తల్లిపాలు అందించే విషయాలలో తల్లులకు ఏవైన సమస్యలు వచ్చినట్లయితే ఏ సమయములోనైన ఆసుపత్రిలో, వారికి సహకరించేలా సిబ్బందిని సిద్ధముగా ఉంచడం. (డబ్ల్యు.హెచ్.ఓ. - 2022)






## కార్యాచరణ

- ప్రతి రాష్ట్రంలో ఆసుపత్రులలో జరుగుచున్న మొత్తం ప్రసవాలు, అందులో మొదటి గంటలో ఎందరు తల్లులు తల్లిపాలు ప్రారంభిస్తున్నారు అనే విషయాలను చర్చకు తీసుకురావడం.

- దగ్గరలో వున్న ప్రసూతి ఆసుపత్రివారికి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహ విధానాన్ని వివరించడం.

- సభలు, సమావేశాలు నిర్వహించి స్థానిక ప్రసూతి ఆసుపత్రుల సిబ్బందికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడం.

- స్థానిక  జిల్లా మెజిస్ట్రేట్ గారికి ఈ కార్యక్రమం వివరించి జిల్లాలోని ప్రసూతి  ఆసుపత్రులన్నింటిలోను ఈ  కార్యక్రమం అమలు అయ్యేలా చూడటం.

- స్థానిక పార్లమెంట్ సభ్యులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు మరియు మీడియా వారి సహకారం తీసుకోవడం.

- ప్రసూతి ఆసుపత్రులలో తల్లిపాల మెలకువలపై శిక్షణ పొందిన సిబ్బంది వుండేలా ప్రసూతి ఆసుపత్రుల యాజమాన్యానికి సూచించడం.










bpni
putting child nutrition at the forefront of social change
IBFAN
defending breastfeeding

**Breastfeeding Promotion Network of India (BPNI)**

Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11-42683059

bpni@bpni.org
http://www.bpni.org
@bpniindia
@bpni.org
https://www.youtube.com/user/bpniindia
idecide4me

### ABOUT BPNI

The Breastfeeding Promotion Network of India (BPNI) is a 30 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through policy analysis, advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI serves as the global secretariat for World Breastfeeding Trends Initiative (WBTi) programme, that analyses policy & programmes and galvanises action at country level in different regions of the world. BPNI is part of the International Baby Food Action Network (IBFAN)

### BPNI's ETHICAL POLICY

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest. BPNI  request everyone to follow this ethical stance while celebrating World Breastfeeding Week.

**Written and edited by:** Nupur Bidla
**Reviewed by:** Dr. Arun Gupta
**Designed by:** Amit Dahiya

**WBW 2022 BPNI Telugu Action Folder** kns
Resource : **BPNI'S WBW 2022 English Action Folder**
Telugu Translation by:
**Dr. K. Kesavulu**
Central Co-ordination Committee Member - BPNI
President - IAP Sri Sathya Sai District Branch,
Civil Surgeon Paediatrician (Retd.)
Ex- Medical Superintendent, Govt. District Hospital.
HINDUPUR - 515 201. A.P.
email:doctorkesavulu@gmail.com